క్లుప్తంగా

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ రహదారిపై అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు. పట్టణ కేంద్రంలో కళాశాల ఏర్పాటు చేస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ భార్గవ్, నవీన్, శ్రావణ్, దిలీప్, శివ, శ్రీధర్, సాయి, చిరు, ముజాహిద్, తదితరులు ఉన్నారు.

సీసీరోడ్లు నిర్మించాలి


సంతకాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట : మండల కేంద్రంలోని ఏడవ వార్డులో సీసీరోడ్లు నిర్మించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి గాదె నరేందర్ కోరారు. సీసీరోడ్లు నిర్మించాలని కోరుతూ బుధవారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో బావండ్లపల్లి బాలరాజు, సత్యం, ముసుకుంట్ల లెనిన్, పర్సా సుదర్శన్, రాసాల రమేష్, వెంకన్న యాదగిరి, నాగయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

భువనగిరిటౌన్ : రైతులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి,శ్రీనివాస్, సత్యనారాయణ, పకీర్ రాజేందర్ రెడ్డి, ఉమాశంకర్ పాల్గొన్నారు.

దోడ వినోద్‌రెడ్డికి నివాళి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుజ్జ గ్రామంలో ఎంపీటీసీ, సీపీఎం నాయకుడు దోడ వినోద్‌రెడ్డి సంతాప సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కొండమడుగు నర్సింహ, అనురాధ, శ్రీశైలం, బాలరాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వినోద్‌రెడ్డి చిత్రపటానికి ఏఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతి వినోద్‌రెడ్డి నివాళులర్పించారు.

ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరు

భువనగిరి : మండలంలోని కూనూరు గ్రామంలో శివాలయం, రామాలయం, ఆంజనేయ స్వామి దేవాలయాల నిర్మాణాలకు రూ. 50 లక్షలు మంజూరు చేస్తూ ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ ఈ నెల 18న ఉత్తర్వులు జారీ చేసింది. నిధుల మంజూరు కోసం కృషి చేసిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాశం మహేష్ కృతజ్ఞతలు తెలిపారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

తుర్కపల్లి : జూన్ 18వ తేదీ వరకు నూతనంగా పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చిన రైతులు రైతుబీమాకు దరఖాస్తులు చేసుకోవాలని ఏఓ దుర్గేశ్వరి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 30 తేదీలోగా దరఖాస్తులు ఏఈఓలకు అందజేయాలన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

ఆలేరురూరల్ : ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన మోత్కుపల్లి జ్యోతీప్రవీన్‌ను బుధవారం ఎమ్మార్పీస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గ్యాదపాక మల్లేష్, బైరపాక నాగరాజు, స్వామి, బాకి ఆనంద్, బాకి శ్రీను, స్వామి, సిద్దులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ


చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భువనగిరి : మండలంలోని బీఎన్‌తిమ్మాపురం గ్రామానికి చెందిన గంగాదేవి వెంకటేష్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 29వేల చెక్కును బుధవారం బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు జనగాం పాండు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు,పరమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని జంగంపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మాటూరి శంకరయ్య కుటుంబాన్ని బుధవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత పరామర్శించారు. కార్యక్రమంలో ఆయన వెంట కర్రె వెంకటయ్య, సర్పంచ్ సరిత, శ్రీశైలం, ఎంపీటీసీ ఐలయ్య, సున్నం లక్ష్మయ్య, మాటూరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థలం లేక ఆగిన నిర్మాణం

- మర్రిగూడెం పంచాయతీ భవన నిర్మాణానికి మంజూరైన నిధులు
- ప్రభుత్వ స్థలాన్ని గుర్తించని అధికారులు
- స్థలం చూపించాలని పాలకవర్గం వేడుకోలు


శిథిలావస్థలో ఉన్న భవనంలో కొనసాగుతున్న మర్రిగూడెం పంచాయతీ కార్యాలయం

యాదగిరిగుట్ట రూరల్: అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నచందంగా తయారైంది మండలంలోని మర్రిగూడెం పంచాయతీ భవన నిర్మాణం పరిస్థితి. గ్రామంలో అన్ని హంగులతో నూతన పంచాయతీ భవనాన్ని నిర్మించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా అధికారుల అలసత్వంతో నిర్మాణ పనులు ప్రారంభం కావడం లేదు.

రూ.20 లక్షలు మంజూరు..

నూతనంగా ఏర్పడిన మర్రిగూడెం గ్రామ పంచాయతీకి సొంత భవనం లేదు. దీంతో గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ఓ ప్రభుత్వ భవనంలో పంచాయతీ పాలన సాగిస్తున్నారు. సరైన వసతులు లేక పాలకవర్గ సభ్యులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ భవన నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా రూ.20 లక్షలు మంజూరు చేసింది. గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిలో భవన నిర్మాణాన్ని చేపట్టాలని పాలక వర్గం నిర్ణయించింది. కానీ పంచాయతీ భవన నిర్మాణం చేయడానికి ప్రభుత్వ స్థలాన్ని అధికారులు గుర్తించడం లేదు. దీంతో భవన నిర్మాణ పనులు ప్రారంభం కావడం లేదు. నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని అధికారులకు వినతిపత్రాలు ఇచ్చిన ఫలితం లేకుండా పోయిందని పాలక వర్గ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో పంచాయతీ భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించి హద్దులు చూపించాలని కోరతున్నారు.

హద్దులు చూపించాలి



గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారులు హద్దులు చూపించ లేకపోతున్నారు. ప్రస్తుతం ఉన్న పాత భవనం కూలే స్థితిలో ఉంది. భవన నిర్మాణానికి నిధులు మంజూరైన స్థలం కొరతతో భవనాన్ని నిర్మించలేకపోతున్నాం. రెవెన్యూ అధికారులు సర్వే చేసి స్థలం చూపించాలని కోరుతున్నాం.

-గడ్డం యాదయ్య, సర్పంచ్, మర్రిగూడెం

త్వరలో భవన నిర్మాణ పనులు చేపడతాం



గ్రామంలో గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మించడానికి స్థలం కేటాయించేందుకు చర్చలు జరిపాం. గ్రామంలో స్థలాన్ని గుర్తించాం. దానికి సంబంధించిన సర్వే పనులు చేయడంలో ఆలస్యం జరుగుతుంది. మరికొన్ని రోజుల్లోనే భవన నిర్మాణ పనులు చేపడతాం.

-కారం ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీఓ

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం


మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

మోటకొండూర్: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం మండలంలోని మాటూర్ గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500లకే గ్యాస్ , ఏకకాలంలో పంట రుణాల మాఫీ, ఇళ్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలలు ఇచ్చే పథకాలు తీసుకురానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరబోయిన మల్లేష్‌యాదవ్, గంగాపురం మల్లేష్, వీసం వెంకటేశ్వర్లు, యాదగిరిగౌడ్, అశోక్, గుండ్లపల్లి భరత్, సిరిగిరి విద్యాసాగర్, భాస్కరుణి రఘునాథరాజు, శీల బాలకృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక


శ్యామ్‌గౌడ్‌కు పార్టీ కండువా కప్పుతున్న రేవంత్‌రెడ్డి, పక్కన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా నాయకుడు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ బుధవారం హైదరాబాద్‌లో ఏఐసీసీ ఇన్‌చార్జ్ మాణిక్‌రావు, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మునుగోడు ఎన్నికల సమయంలో తన అనుచరులతో కలిసి బీజేపీలో చేరిన ఆయన బీజేపీ వైఖరి పట్ల అసంతృప్తి చెంది తిరిగి సొంత గూటికి చేరాడు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


ఆత్మకూరు(ఎం) : సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్మికులు

యాదగిరిగుట్ట రూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో రామనర్సయ్య, ఎల్లంల సత్తయ్య, బాలరాజు, శ్రీనివాస్, నర్సింహ, నవీన్, స్వప్న, జగత్‌రెడ్డి, సత్యనారాయణ, క్రిష్ణ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కూరెల్ల కిష్టయ్య, నోముల స్వామి, పెండెం సత్యపాల్, జ్ఞానేశ్వర్, నర్సింహ, సుధాకర్ పాల్గొన్నారు.

గుండాల : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు పరశురాములు, శేఖర్, యాదగిరి, శ్రీనివాస్, సురేష్, మల్లయ్య, ఇందిరమ్మ, యాదయ్య, రాములు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు బుధవారం డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సంస్థాన్ నారాయణపురం: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా పంచాయతీ కార్మికులు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

మోటకొండూర్: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి కొల్లూరి అంజనేయులు, గోసంగి పరమేష్, వీరస్వామి, దయాకర్, శ్రీశైలం, రాధ, యాదమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో మల్లయ్య, శివ, సోమన్న, అవిలయ్య, బీరప్ప, సజ్జు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట రూరల్ : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న జీపీ కార్మికులు


మోటకొండూర్: సమ్మెలో పాల్గొన్న కార్మికులు

నియోజకవర్గం అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు : నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మినర్సింహ్మారెడ్డి అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. కోట్లాది రూపాయలతో మోత్కూరు, తిరుమలగిరి మున్సిపాలిటీలను అభివృద్ధి చేశానన్నారు. పొడిచేడు మల్లయ్య చెరువులోకి వెళ్లే వరద కాల్వ కల్వర్టు కాల్వ మరమ్మతుల కోసం రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పంటల సాగు విస్తీర్ణం నమోదును సమగ్రంగా చేపట్టాలని ఏఓ స్వప్నకు సూచించారు. పొలడుగు గ్రామంలో సిమెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని, చెరువు పంట కాల్వకు ప్రొడక్షన్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని ఆ గ్రామ సర్పంచ్ మర్రిపల్లి యాదయ్య ఎమ్మెల్యేను కోరగా ఎస్టిమేషన్లు వేసి పంపాలని ఐబీ ఏఈ చంద్రశేఖర్‌ను ఆదేశించారు. రాగాబావి పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు మంజూరయ్యాయని, స్థలాన్ని ఎంపిక చేసి త్వరితగతిన భవన నిర్మాణం పనులు చేపట్టాలని సర్పంచ్ నాగయ్యకు సూచించారు. మండలానికి 12 గొర్రెల యూనిట్లు మంజూరైనట్లు ఏడీ మోతిరామ్‌నాయక్ తెలిపారు. మోత్కూరులో బృందావనం కాల్వ మరమ్మతుల కోసం రూ.1.36 కోట్లతో ప్రతిపాదనలు పంపామని అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామని ఐబీ ఏఈ చంద్రశేఖర్ తెలిపారు. మోత్కూరు పట్టణంలోని గాంధీనగర్, అంగడీబజార్ ప్రాథమిక పాఠశాలల్లో మన ఊరు– మన బడి కింద చేపట్టిన పనులు పూర్తయ్యాయని ఆ పాఠశాలలకు 8 మంది ఉపాధ్యాయులను సర్దుబాటు చేసినట్లు ఇన్‌చార్జ్ ఎంఈఓ శ్రీధర్ తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ గోరుపల్లి శారద, సింగిల్‌విండో చైర్మన్ కె.అశోక్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ప్రణయ్‌కుమార్, సీడీపీఓ జోత్స్న, వైద్యాధికారి హేమంత్‌కుమార్, ఇన్‌చార్జ్ ఎంపీఓ ప్రేమలత, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కరుణాకర్, ఏఈలు వెంకటేష్, సంతోష్‌రెడ్డి, పంచాయతీరాజ్, ట్రాన్స్‌కో, ఆర్అండ్‌బీ ఏఈలు శ్రీనివాస్, హుస్సేన్, చంద్రశేఖర్, ఎక్సైజ్ ఎస్ఐ రాంబాబు, ఉద్యానవన శాఖ క్లస్టర్ ఆఫీసర్ ఎస్.కె.నసీమా, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ మమత, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏపీఓ కరుణాకర్, గిర్దావర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు మండలానికి గోదావరి జలాలు రప్పిస్తాం : ఎమ్మెల్యే

అడ్డగూడూరు : మండలానికి గోదావరి జలాలను రప్పిస్తామని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కోటమర్తి నుంచి అడ్డగూడూరు రోడ్డు నిర్మాణ పనులు నిలిచాయని ఆయన దృష్టికి తీసుకురాగా కాంట్రాక్టర్‌ను మార్చి పనులు జరిగేలా చూడాలని పీఆర్ఏ శ్రీనివాస్ ఆదేశించారు. చౌల్లరామారం నుంచి జానకీపురం వరకు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య, వైస్ ఎంపీపీ దైద పురుషోత్తం రెడ్డి, ఎంపీడీఓ చంద్రమౌళి, తహసీల్దార్ దశరథనాయక్, సర్పంచ్‌లు సోమిరెడ్డి, మోహన్ రెడ్డి, అంజయ్య, జోజి, శ్రీకళ, బాలెంల త్రివేణి, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతి

మోత్కూరు : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ పలువురు జర్నలిస్టులు బుధవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని తాను గతంలోనే హామీ ఇచ్చానన్నారు. తక్షణమే ప్రభుత్వ స్థలం కేటాయించి పరిశీలన చేయాలని తహసీల్దార్ ఎస్.కె.అహ్మద్‌ను ఆదేశించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సీనియర్ జర్నలిస్టులు నర్సిరెడ్డి, ఎస్.ఎన్.చారి,వెలిమినేటి జహంగీర్, అయిలయ్య, సోంబాబు, ప్రసాద్, శ్రీనివాస్‌చారి, కాపర్తి సైమన్, రాఖేష్, వెంకటేష్, రమేష్ ఉన్నారు.

పోరాట ఫలితంగానే కార్మికులకు ఏరియర్స్

చండూరు : సమ్మె పోరాట ఫలితంగానే చండూర్ మున్సిపల్ కార్మికుల ఏరియర్స్ సాధించుకున్నారని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్‌తో చర్చలు జరిపిన అనంతరం ఆయన మాట్లాడారు. ఏడు రోజులుగా కొనసాగిన సమ్మె బుధవారం నుంచి విరమించినట్లు తెలిపారు. కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ధనం జయగౌడ్, వెంకటేశం, సైదులు, ఉపాధ్యక్షుడు లింగస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కురుమ సంఘం నాయకులు


కురుమ సంఘ కమిటీ సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

మోటకొండూర్: మోటకొండూర్ కురుమ సంఘం నాయకులు బుధవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎన్నికైన పాలకవర్గ సభ్యులను, అధ్యక్షుడు బాల్ద సిద్దులుని ఆమె సన్మానించారు. మోటకొండూర్ కురుమ సంఘం భవనానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు దడిగె సిద్దులు, బాల్ద వెంకటయ్య, బుగ్గ సత్తయ్య, శ్రీశైలం, బుగ్గ సిద్దులు, బచ్చ శ్రీశైలం, రేగు బాలరాజు, పరుశరాములు, భూమండ్ల అయిలయ్య పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో మండల పూజలు


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రామన్నపేట : మండల కేంద్రంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం మండల పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన జరిగి 40 రోజులు పూర్తయిన సందర్భంగా దేవగిరి సంతోషాచార్యుల అర్చకబృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కోట విజయవెంకన్న తన తండ్రి జ్ఞాపకార్థం పూజా సామాగ్రికి పావుకిలో వెండిని బహూకరించారు. కార్యక్రమంలో అయ్యప్పస్వామి భక్త మండలి లక్ష్మన్, కాలేరు వీరేశం, జాల శేఖర్‌రెడ్డి, వెంకటేశం, బాలరాజు, శివ, ఉపేందర్, కామిశెట్టి శేఖర్, మల్లేశం, మస్కు బాబు, బాలక్రిష్ణ, మల్లికార్జున్, విజయ్, గంగాపురం ప్రవీన్, చిందం లింగయ్య, తెల్ల శేఖర్, దుర్యోధన్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం

మునుగోడు : రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలతోపాటు బ్యాంకు రుణాలు అందిస్తూ రైతు కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే పీఏసీఎస్ ప్రధాన లక్ష్యమని డీసీసీబీ డైరెక్టర్, మునుగోడు పీఏసీఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మునుగోడు పీఏసీఎస్‌లో సభ్యత్వం కలిగిన మునుగోడు పట్టణానికి చెందిన రైతు జిట్టగోని మారయ్య ప్రమాదవశాత్తు ఇటీవల మరణించాడు. ఆయనకు జనతా పర్సనల్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన లక్ష రూపాయల విలువ గల చెక్కును బుధవారం మృతుడి కుటుంబ సభ్యులకు శ్రీనివాస్ రెడ్డి అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సుఖేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయడం హర్షణీయం


మాట్లాడుతున్న బీసు చందర్‌గౌడ్

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం హర్షణీయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయన వెంట మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, నాయకులు కోరె వెంకన్న, ఉపేందర్‌రెడ్డి, సోలిపురం అరుణ, బూడిద శేఖర్, అజీమొద్దీన్, వెంకటేశ్వర్లు, విజయ్, స్వామి, ఎలేందర్ పాల్గొన్నారు.

వైద్యుల పోస్టులు భర్తీ చేయాలి


ఆస్పత్రిని పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నర్సింహ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఈతాకుల అంజయ్య కోరారు. బుధవారం రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి సమస్యలపై సర్వే నిర్వహించారు. 23 వైద్య పోస్టులకు కేవలం నలుగురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి, రాపోలు బలరాం, నీల యాదయ్య, నకిరేకంటి గణేష్, మీర్జా ఫజల్‌బేగ్, పున్న వెంకటేశం, బత్తుల సత్యం, దిండిగళ్ల రాములు, కొండ భీమయ్య, సాయని శేఖర్, కుర్మ మహేందర్, పోచబోయిన మల్లేశం, తాటిపాముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

రామన్నపేట : సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని యూఎస్‌పీసీ జిల్లా నాయకులు కంచి రవికుమార్, వెంకట్‌రెడ్డి, బోయ రాములు, సిలువేరు అనిల్ డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రూపొందించిన కరపత్రాన్ని బుధవారం ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో కుమార్, లింగయ్య, మల్లయ్య, శేఖరయ్య, లలిత, వాణిశ్రీ, శ్రీదేవి, పుష్పావతి, హేమలత ఉన్నారు.

నులి పురుగుల నివారణ దినోత్సవంపై అవగాహన

తుర్కపల్లి : అవగాహనతో నులిపురుగుల నివారణ సాధ్యమవుతుందని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ అన్నారు. ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంపై బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. 19ఏళ్లలోపు పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమాదేవి, ఎంఈఓ కృష్ణ, వైద్యాధికారి సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : అనారోగ్యంతో బాధపడుతున్న మున్సిపాలిటీ పరిధిలోని హస్తినాపురం కాలనీకి చెందిన గుర్రు మైసయ్య ను బుధవారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో రూ. 10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, మల్లారెడ్డి, సతీష్, పెద్దయ్య యాదయ్య, దానయ్య, బాలనర్సింహ పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి


వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అతహర్ అన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ బుధవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారీకి వినతిపత్రం అందజేశారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించడం లేదని ఆరోపించారు. నూతనంగా నిర్మించిన పలు కాలనీల్లో చిన్నపాటి వర్షానికే చెరువులను తలపిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సాయి నివాస్, నాయకులు అసద్, వసీమ్, తదితరులు పాల్గొన్నారు.

హరితహారం.. అపహాస్యం

భువనగిరిటౌన్ : ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న హరితహారం కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యం కారణంగా అభాసుపాలవుతోంది. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కలెక్టరేట్ ఎదుట అధికారులు మొక్కలు నాటారు. కానీ.. ఏం లాభం నాటిన మొక్కలకు సంరక్షించకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. మొక్కల కోసం తవ్విన కొన్ని గుంతలు ఇంకా ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. మరికొన్ని మొక్కలను నాటకుండా పక్కనే పడేశారు. జిల్లా అధికారులు ఉండే కలెక్టరేట్‌లోనే ఇలా ఉంటే ఇక మారుమూల గ్రామాల్లో హరితహారంలో భాగంగా నాటిన మొక్కల పరిస్థితి ఎలా ఉంటుందో అని కలెక్టరేట్‌కు వచ్చిపోయే పలువురు చర్చించుకుంటున్నారు.


కలెక్టరేట్ ప్రహరీ పక్కనే పడేసిన మొక్కలు


కలెక్టరేట్ ఆవరణలో పడేసిన ట్రీగార్డులు


గుంతల్లో నాటకుండా వదిలేసిన మొక్కలు